క్లుప్తంగా

భక్త జన సంద్రంగా అన్నవరప్పాడు


విశేష అలంకరణలో అన్నవరప్పాడు వేంకటేశ్వర స్వామి

పెరవలి: శనివారం కావడంతో మండలంలోని అన్నవరప్పాడు గ్రామంలో కొలువైన వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వివిధ రకాల పూలతో స్వామి, అమ్మవార్లను అర్చకులు సుందరంగా అలంకరించారు. వేకువ జాము నాలుగు గంటల నుంచే ఆలయానికి మహిళా భక్తుల రాక ప్రారంభమైంది. స్వామి వారికి అభిషేకం నిర్వహించిన అనంతరం భక్తుల దర్శనానికి అనుమతించారు. ఉదయం ఏడు గంటల తరువాత ఆలయంలో భక్తుల రద్దీ బాగా పెరిగింది. వేలాదిగా భక్తులు తరలి రావడంతో దర్శనానికి సుమారు 1 గంట సమయం పట్టింది. భక్తులకు ఉదయం ఉచిత ప్రసాదాల పంపిణీతో పాటు ఉదయం 10 గంటల నుంచి అన్న సమారాధాన నిర్వహించారు. వడలి గ్రామానికి చెందిన చిటికెన లక్ష్మణరావు, జయశ్రీ దంపతుల చేతుల మీదుగా అన్న సమారాధన ప్రారంభించారు. సుమారు ఐదు వేల మంది భక్తులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ ఈఓ మీసాల రాధాకృష్ణ తెలిపారు.

తాళ్లపూడి ఎస్సైగా శ్యామ్ సుందర్ బాధ్యతల స్వీకరణ


శ్యామ్ సుందర్

తాళ్లపూడి: స్థానిక ఎస్సైగా టి.శ్యాం సుందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ఆయన తాళ్లపూడి స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఎస్సైగా పనిచేసిన కె.వెంకటరమణ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శ్యాం సుందర్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతలు స్వీకరించిన శ్యామ్ సుందర్ శనివారం మండలానికి వచ్చిన వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకటరావును, పార్టీ పరిశీలకుడు రాజీవ్ కృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఓటర్ల అభ్యంతరాలు పరిష్కరించండి


సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ. చిత్రంలో సహాయ కలెక్టర్ యశ్వంత్ కుమార్‌రెడ్డి

కొవ్వూరు: ఓటర్ల జాబితాపై తాజాగా వస్తున్న అభ్యంతరాల, ఫిర్యాదుల పరిష్కారం బాధ్యతను బీఎల్‌వోలు తీసుకోవాలని కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఓటర్ల జాబితాపై ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలతో ఆయన సమీక్ష జరిపారు. 2024 ఓటర్ల తుది జాబితాను ఇప్పటికే ప్రకటించినందున ప్రస్తుతం ఓటర్ల నుంచి వస్తున్న అభ్యంతరాలను, సూచనలను అధికారులు పరిశీలించి సోమవారం నాటికి పరిష్కరించాలని సూచించారు. ఈ విషయంలో అలసత్వం వహించవద్దన్నారు. సహాయ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి, తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ తదతరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల విజేతలు రామన్నపాలెం హైస్కూల్ జట్లు

దేవరపల్లి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలుర, బాలికల విభాగాల బాస్కెట్ బాల్ పోటీల్లో దేవరపల్లి మండలం రామన్నపాలెం జెడ్పీ హైస్కూల్ జట్లు చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నాయి. రాజమహేంద్రవరం, రామన్నపాలెం జెడ్పీ హైస్కూల్ జట్ల మధ్య హోరాహోరీగా జరిగిన పోటీల్లో రామన్నపాలెం జట్లు విజయం సాధించినట్టు ప్రధానోపాధ్యాయుడు పేరం రవీంద్రనాథ్, పీడీ టి.సరస్వతి శనివారం తెలిపారు.

మద్యం స్వాధీనం.. నలుగురి అరెస్టు

దేవరపల్లి: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దేవరపల్లి, గోపాలపురం మండలాల్లోని మూడు గ్రామాల్లోని పలు ప్రాంతాలపై స్థానిక ఎస్‌ఈబీ పోలీసులు దాడులు జరిపారు. గోపాలపురం మండలం చిట్యాలలో కారుమంచి రమేష్‌ను అరెస్టు చేసి అతడి వద్ద 46 మద్యం సీసాలు, గోపాలపురంలో అవుడు శివ గంగాధర్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 17 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు దేవరపల్లి ఎస్‌ఈబీ సీఐ కె. వెంకటేశ్వరస్వామి శనివారం తెలిపారు. అలాగే దేవరపల్లి మండలం దుద్దుకూరులో వరిగేటి అంజలిదేవిని అరెస్టు చేసి, ఆమె వద్ద నుంచి 13 బీరు సీసాలు, వెలగన పుల్లారావును అరెస్టు చేసి రెండు మద్యం, 13 బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు.ఈ దాడుల్లో ఎస్సై పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలుంటే నేరుగా సంప్రదించండి

- మధ్యవర్తుల అవసరం లేదు
- ప్రజలకు, వైఎస్సార్ సీపీ శ్రేణులకు మంత్రి వనిత సూచన
- నల్లజర్లలో మండల స్థాయి పార్టీ శ్రేణుల పరిచయ భేటీ


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న హోం మంత్రి తానేటి వనిత

నల్లజర్ల: ప్రజలకు, తనకు మధ్య ఎలాంటి మధ్యవర్తుల అవసరం లేదని హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత స్పష్టం చేశారు. అలాగే పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి సమస్య ఎదురైనా సంకోచించకుండా తనతో నేరుగా మాట్లాడ వచ్చన్నారు. ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఏ సమస్య ఉన్నా ఏ సమయంలోనైనా తన దృష్టికి తీసుకురావొచ్చని ఆమె పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నల్లజర్ల మండల స్థాయి పరిచయ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం స్థానిక ప్రియాంక కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం మంత్రి వనిత మాట్లాడుతూ టీడీపీకి కంచుకోటగా ఉన్న గోపాలపురం నియోజకవర్గాన్ని 2019 లోనే వైఎస్సార్ సీపీ బద్ధలు కొట్టిందన్నారు. గత మెజార్టీ కంటే 2024 ఎన్నికల్లో మరింత మెజారిటీ తీసుకురావాలని కోరారు. పుట్టింటి ఆడపడుచుగా తమపై ఆదరాభిమానాలు చూపిస్తున్న నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు సర్వదా రుణపడి ఉంటానన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులను ఆమె కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఫిబ్రవరి 1న ఏలూరులో నిర్వహించే పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బంక జయలక్ష్మి, వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, పార్టీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు కారుమంచి రమేష్, పెండ్యాల హరే రామకృష్ణ, నాయకులు బంక అప్పారావు, మద్దిపాటి ప్రసాద్, వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మేడిబోయిన గంగరాజు, మహిళా నేతలు ఆచంట అనసూయ, ఆరెళ్ళ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష

సంక్షేమ పథకాలు పేదలందరికీ అందాలని హోం మంత్రి తానేటి వనిత అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ సీపీ మండల స్థాయి పరిచయ భేటీ అనంతరం ఆమె మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశమయ్యారు. అభివృద్ధి కార్యక్రమాలపై దాదాపు మూడు గంటల సేపు సమీక్షించారు. ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు రాగా వాటన్నింటినీ సత్వరం పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గుండేపల్లిలో శ్మశానవాటికలో బదులు మరో చోట స్థలాలు కేటాయించాలని, నల్లజర్లలో 303 మందికి స్థలాల పట్టాలు ఇవ్వాలని ఆయా ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. జగన్నాథపురంలో త్వరలోనే ఇళ్ల పట్టాలు అందించే ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు.

పార్టీ నేతలతో 'తలారి' పరిచయ భేటీలు


ప్రక్కిలంక సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు

తాళ్లపూడి: 'మా ప్రభుత్వం వచ్చాక మీకు మేలు జరిగితేనే తనకు ఓటు వేయండి' అని చెప్పిన దమ్మున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని తాడిపూడి, ప్రక్కిలంక, బల్లిపాడు, తిరుగుడుమెట్ట గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులతో శనివారం ఆయన సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణతో కలిసి తలారి ముందుగా ఆయా గ్రామాల నాయకులను పరిచయం చేసుకున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగా ఐక్యంగా పనిచేయాలో ఆయా నాయకులకు వారిద్దరూ దిశా నిర్దేశం చేశారు. తాను అందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తలారి అన్నారు. రాజీవ్ కృష్ణ మాట్లాడుతూ మనందరం కలిసికట్టుగా పనిచేసి తలారిని గెలిపించి సీఎం జగన్‌కు గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. ఈ సమావేశాల్లో ఆ పార్టీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, సర్పంచులు నామా శ్రీనివాస్, ఎల్లిన శివ, వల్లభశెట్టి గంగాభవాని, పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకుడు యాళ్ల బాబురావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, నాయకులు వల్లభశెట్టి చిన్ని, మండిగ గిరి, సిద్ధంశెట్టి కృష్ణ, పిట్టా శ్రీనివాస్, విత్తం నాని, పోశిన శ్రీకృష్ణదేవరాయులు, నక్కా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా జగనన్న పాలన

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పట్టణ స్థాయి ఆసరా సంబరాలు
- నాలుగో విడతగా రూ.4.39 కోట్ల నమూనా చెక్ అందజేత


మహిళలకు నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

నిడదవోలు: హామీలను అమలు చేయకుండా గత టీడీపీ పాలకులు మహిళలను మోసగిస్తే, మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. నిడదవోలు పట్టణ స్థాయి నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. మెప్మా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మైదానంలో ఈ వేడుక జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆసరా నాలుగో విడత సాయంగా పట్టణ పరిధిలోని 5,490 మంది మహిళల ఖాతాలకు జమ అయ్యే రూ.4.39 కోట్ల విలువైన నమూనా చెక్కును ఎమ్మెల్యే డ్వాక్రా సంఘాలకు అందజేశారు. నాలుగు విడతల్లో ఈ పథకం కింద నియోజకవర్గంలోని 47,812 మంది అక్కచెల్లెళ్లకు రూ.185.29 కోట్ల వడ్డీ రాయితీని నేరుగా వారు బ్యాంక్ ఖాతాల్లోకి జగనన్న జమ చేశారన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందించిన ఆర్థిక ప్రోత్సాహంతో తమ జీవితాల్లో వచ్చిన మార్పుల గురించి వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను మళ్ళీ సీఎంను, స్థానిక ఎమ్మెల్యేగా జి. శ్రీనివాస్‌నాయుడిని గెలిపించుకుంటామన్నారు. ఎమ్మెల్యే కుమారుడు వరుణ్‌సాయి, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ కేవీ పద్మావతి, వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత, పలువురు పాల్గొన్నారు.

మేలు చేస్తున్నారు .. మళ్లీ ఆశీర్వదించండి

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- చివటంలో మూడో రోజూ గడప గడపకూ..


చివటంలో మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

ఉండ్రాజవరం: పలు సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు కోరారు. చివటం గ్రామంలోని బీసీ, ఎస్సీ ఏరియాల్లో శనివారం ఆయన మూడో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు కొఠారు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని వివరించే బుక్‌లెట్లను అందజేశారు. తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాల్సిందిగా ఈ సందర్భంగా పలువురు మహిళలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, కేతా వెంకటేశ్వర్లు, కొల్లి సూరిబాబు, గంటి లక్ష్మీగణపతి, రాజమండ్రి శివ, మన్నె త్రిమూర్తులు, కండెల్లి కాంతారావు, అక్కల వెంకటేశ్వరరావు, ఈ.మీరయ్య, రాజమండ్రి సూర్యనారాయణ, తడపట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు మున్సిపల్ బడ్జెట్ ఆమోదం


చైర్ పర్సన్ రత్నకుమారి

కొవ్వూరు: పురపాలక సంఘం 2023–24 సంవత్సరపు సవరణ, 2024–25 సంవత్సరపు అంచనా బడ్జెట్‌లకు కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. చైర్‌పర్సన్ బావన రత్నకుమారి అధ్యక్షతన శనివారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ముగింపు నిల్వ రూ.27,03,75,625 గా చూపించారు. ఈ ఆర్థిక సంవత్సరం రాబడి రూ.9.24 కోట్లు గాను, ఖర్చులు రూ.7,90,60,000 గాను బడ్జెట్‌లో పేర్కొన్నారు. దాంతో మిగులు రాబడి ఆదాయం రూ.1,13,40,000 మూలధన నిధులను మళ్లించారు. మూలధన ఆదాయం రూ.16.97 కోట్లు గాను, మూలధన ఖర్చు రూ.18.50 కోట్లుగాను బడ్జెట్‌లో పేర్కొన్నారు. 2024–25 సంవత్సరపు ముగింపు నిల్వగా రూ.1,07,80,000 చూపించారు.

సాధారణ సమావేశం..

అనంతరం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. రెండో వార్డు రజక చెరువు వద్ద సబ్ మెర్సిబుల్ మోటార్ ఏర్పాటుకు రూ.5.80 లక్షలు కేటాయించారు. 21వ వార్డులో ఇమ్మానియేలు చర్చి వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి, 22వ వార్డు అనంగపాల్ వారి వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గడప గడపకి మన ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.20 లక్షల నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

వేగేశ్వరపురంలో నూతన భవనాల ప్రారంభం

తాళ్లపూడి: మండలంలోని వేగేశ్వరపురం పంచాయతీ పరిధిలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సచివాలయ భవనాలను, రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు రైతుభరోసా కేంద్రాల భవనాలను ఆ పంచాయతీ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత సహకారంతో వేగేశ్వరపురంలో రూ.కోటీ ఇరవై లక్షల వ్యయంతో శాశ్వత భవనాలను నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొమ్మిరెడ్డి వీరరాఘవమ్మ, రావిపాటి లక్ష్మణరావు, ఉప సర్పంచ్ మదన్, ఈవోపీఆర్డీ కేఎస్ వీరన్న, పంచాయతీ కార్యదర్శి డీఎస్‌సీ శ్రీనివాస్, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్ సీపీ నాయకులు సూలా పోసియ్య, బత్తిన నాగు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్లో విగ్రహాల ఆవిష్కరణ

వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహాలను సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు శనివారం ఆవిష్కరించారు. ఈ హైస్కూల్లో ఈ రెండు విగ్రహాలు ఏర్పాటు చేయాలనేది మండల ఉపాధ్యాయ సంఘ నేత, తాళ్లపూడికి చెందిన లింగాల సత్యనారాయణ చిరకాల కోరిక. సత్యనారాయణ మృతి చెందడంతో ఆయన కుమారుడైన లింగాల రామతీర్థ ఈ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేశారు. ఇందుకు సర్పంచ్ పరశురామారావు సహకరించారు.

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం — ఫోన్: 08816-234189

1) రిజర్వు ధర: రూ.13,07,000/- ధరావత్తు: రూ.1,30,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.14,000/-
2) రిజర్వు ధర: రూ.41,02,000/- ధరావత్తు: రూ.4,10,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.42,000/-
3) రిజర్వు ధర: రూ.26,10,000/- ధరావత్తు: రూ.2,61,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.27,000/-
4) రిజర్వు ధర: రూ.8,23,000/- ధరావత్తు: రూ.82,300/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.9,000/-
5) రిజర్వు ధర: రూ.6,67,000/- ధరావత్తు: రూ.66,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.7,000/-

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్: 08814-224482

6) రిజర్వు ధర: రూ.24,49,000/- ధరావత్తు: రూ.2,44,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-
7) రిజర్వు ధర: రూ.24,29,000/- ధరావత్తు: రూ.2,42,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-
8) రిజర్వు ధర: రూ.25,48,000/- ధరావత్తు: రూ.2,54,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.26,000/-
9) రిజర్వు ధర: రూ.74,06,000/- ధరావత్తు: రూ.7,40,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.75,000/-

ఇలపకుర్రు బ్రాంచ్ — ఫోన్: 08814-2255444

10) రిజర్వు ధర: రూ.10,19,000/- ధరావత్తు: రూ.1,01,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.11,000/-

తణుకు బ్రాంచ్ — ఫోన్ నెం.08819-228699, 223299

11) రిజర్వు ధర: రూ.18,59,000/- ధరావత్తు: రూ.1,85,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.19,000/-
12) రిజర్వు ధర: రూ.56,38,000/- ధరావత్తు: రూ.5,63,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.57,000/-
రిజర్వు ధర: రూ.5,23,87,000/- ధరావత్తు: రూ.52,38,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.5,24,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 14.02.2024 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

https://ibapi.in ... www.unionbankofindia.co.in ... ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

తేది : 25.01.2024, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా